





RNI NO : APTEL/2016/69464

# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

సంపుటి : 10 సంచిక : 49

పేజీలు : 4 వెల రూ.4/-

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

ఆదివారం 19 జూలై 2026


# కాలుష్య రహిత రాష్ట్రంగా ఏపీ

- మీ ఊరిని పరిశుభ్రంగా ఉంచే బాధ్యత మీదే
- ప్రజా ప్రభుత్వానికి పేదల పక్షాన ఆలోచించే మనసు ఉంది
- 2024లో రాజకీయ చెత్తను ప్రజలే శుభ్రం చేశారు
- బూతులు తిట్టిన వారి నోళ్లను ఓట్లతో కడిగారు
- భావ ప్రకటనా స్వేచ్ఛ పేరుతో అసభ్య పోస్టులు సహించేది లేదు
- గుడివాడ స్వచ్ఛాంధ్ర-- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- రూ.15,274 కోట్లతో పట్టణాభివృద్ధి పనులకు సీఎం శ్రీకారం






**గుడివాడ,కలంకౌంటర్ :** స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్రతో పరిశుభ్రమైన, సంపన్నమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణమే లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయుడు అన్నారు. ఇంటి నుంచే చెత్త రాకుండా నెట్ జీరో విధానాన్ని అలవాటు చేసుకోవాలని సీఎం పిలుపునిచ్చారు. కార్బన్ న్యూట్రల్ జీవన విధానం అవలంబించాలని, ఇంటిపై పడే వర్షపు నీటిని భూగర్భజలాలుగా మార్చుకునే చర్యలు తీసుకోవాలని సూచించారు. కృష్ణాజిల్లా గుడివాడలో నిర్వహించిన 18వ స్వర్ణాంధ్ర--స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. రాష్ట్రంలోని 120 పట్టణ స్థానిక సంస్థల పరిధిలో రూ.15,274 కోట్ల విలువైన ప్రజారోగ్య, మున్సిపల్ ఇంజినీరింగ్ పనులకు సీఎం శంకుస్థాపనలు చేశారు. ప్రజా వేదిక సమీపంలో ఆన్‌లైన్ వర్క్స్ మానిటరింగ్ సిస్టమ్‌ను పరిశీలించారు. మెప్మా మహిళా సంఘాలు



తయారు చేసి ప్రదర్శించిన ఉత్పత్తులను తిలకించారు. నెల్లూరు, కొండపల్లి, బేతంచర్ల, కమలాపురం, బద్వేల్, ఏలేశ్వరం, నర్సీపట్నం, పెద్దాపురంలో వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లు ప్రారంభించారు. ఉయ్యూరు, కుప్పం, నిడుదవోలు, బాపిరాజు, మదనపల్లి, విజయనగరం, మంగళగిరి-తాడేపల్లి కార్పొరేషన్, గ్రేటర్ విశాఖ, నెల్లూరు కార్పొరేషన్లకు ఆపరేషన్ క్లీన్ స్వీప్ అవార్డులు అందించిన సీఎం...ఆపరేషన్ క్లీన్ స్వీప్‌పై కాఫీ టేబుల్ బుక్‌ను ఆవిష్కరించారు.

**స్వచ్ఛ రాజకీయ లక్ష్యంతో ఎన్టీఆర్ పార్టీ స్థాపన..**

రాష్ట్రంలో ప్రతి మూడో శనివారం స్వర్ణాంధ్ర--స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొంటున్నానని, ఈసారి 18వ కార్యక్రమాన్ని గుడివాడలో నిర్వహిస్తున్నామని తెలిపారు. గుడివాడ దివంగత ఎన్టీఆర్ తొలిసారి ప్రజాక్షేత్రంలో నిలబడిన ప్రాంతమని

- 2లో

## ఉప ముఖ్యమంత్రి ని పరామర్శించిన మంత్రి నారా లోకేష్





**విజయవాడ,కలంకౌంటర్ :** కుడి భుజానికి శస్త్రచికిత్స చేయించుకున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పరామర్శించారు. హైదరాబాద్ లోని పవన్ కళ్యాణ్ నివాసానికి శనివారం సాయంత్రం వెళ్లిన లోకేష్ విజయవాడ కనకదుర్గమ్మ చిత్రపటం, ప్రసాదం అందించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. భుజానికి అయిన గాయం, శస్త్ర చికిత్స గురించి తెలుసుకున్నారు. వైద్యుల సూచనలు పాటించాలని కోరారు.







# కాలుష్య రహిత రాష్ట్రంగా ఏపీ

- మీ ఊరిని పరిశుభ్రంగా ఉంచే బాధ్యత మీదే
- ప్రజా ప్రభుత్వానికి పేదల పక్షాన ఆలోచించే మనసు ఉంది
- 2024లో రాజకీయ చెత్తను ప్రజలే శుభ్రం చేశారు
- బూతులు తిట్టిన వారి నోళ్లను ఓట్లతో కడిగారు
- భావ ప్రకటనా స్వేచ్ఛ పేరుతో అసభ్య పోస్టులు సహించేది లేదు
- గుడివాడ స్వచ్ఛాంధ్ర-- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- రూ.15,274 కోట్లతో పట్టణాభివృద్ధి పనులకు సీఎం శ్రీకారం

(మొదటి పేజీ తరువాయి)

గుర్తు చేశారు. స్వచ్ఛమైన రాజకీయాలు, స్వచ్ఛమైన ప్రజాప్రతినిధులు, స్వాభిమానం అనే లక్ష్యాలతో ఎన్టీఆర్ పార్టీని స్థాపించారని చెప్పారు. గతంలో స్వార్థ రాజకీయాలే ఉన్న పరిస్థితిని మార్చి అభివృద్ధి, సంక్షేమానికి శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. ప్రస్తుతం తమ ప్రభుత్వం అర్హులందరికీ సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి, ఉపాధి, ఉద్యోగాల కల్పన, సంపద సృష్టే లక్ష్యంగా పాలన అందిస్తోందన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా శాంతిభద్రతలు, సంక్షేమం, ఆదాయ వృద్ధికి కట్టుబడి ఉన్నామని చెప్పారు.

**పరిశుభ్రమంటే ప్రజారోగ్యం మెరుగుపడటం..** 'పరిశుభ్రత అంటే కేవలం రోడ్లు ఊడ్చడం మాత్రమే కాదని, పర్యావరణం, ప్రజారోగ్యం మెరుగు పడటమే అసలు లక్ష్యం. గత పాలనలో చెత్తతో నిండిపోయిన ప్రాంతాలను ఇప్పుడు పరిశుభ్రంగా తీర్చిదిద్దుతున్నాం. ప్రతి ఒక్కరూ తమ జన్మస్థలాన్ని చెత్త రహితంగా ఉంచే బాధ్యత తీసుకోవాలని పిలుపునిస్తున్నా. ప్రభుత్వానికి ప్రజలు సహకరిస్తేనే స్వచ్ఛత లక్ష్యం సాధ్యం. పచ్చదనం, పరిశుభ్రతతోనే స్వర్ణాంధ్ర నిర్మాణం పూర్తి అవుతంది. తెలుగు జాతి భవిష్యత్తును రక్షించే బాధ్యత తాను తీసుకున్నానని, పూర్తి పారదర్శకంగా సుపరిపాలన అందిస్తున్నాం. ఎట్టి పరిస్థితుల్లోనూ అవినీతిని సహించబోం. ప్రజా రాజధాని అమరావతిని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలి. గతంలో జన్మభూమి కార్యక్రమానికి ప్రపంచవ్యాప్తంగా తెలుగు వారు స్పందించిన స్ఫూర్తి కొనసాగాలని ఆకాంక్షిస్తున్నా. సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు, ఓవర్‌హెడ్ ట్యాంకులు, చెరువుల పునరుద్ధరణ, డ్రైనేజీ వ్యవస్థల అభివృద్ధి ద్వారా సురక్షితమైన తాగునీరు, మెరుగైన పారిశుధ్య వ్యవస్థను తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యం' అని సీఎం అన్నారు.

**అక్టోబర్ 2 నాటికి చెత్త రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దతాం..** ఇంటింటికీ చెత్త సేకరణ కోసం 126 ఎలక్ట్రిక్ ఆటోలను ప్రారంభించామని, త్వరలో మరో 1104 ఇ-ఆటోలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. రూ.528 కోట్లతో వ్యర్థాల నిర్వహణ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నామని, చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి కోసం రాష్ట్రంలో 8 ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. ప్రతి ఇంట్లో వ్యర్థాల వర్గీకరణ ప్రారంభించాలని ప్రజలను కోరిన సీఎం, స్వచ్ఛ రథం ద్వారా వ్యర్థాల సేకరణ చేస్తూ రూ.16 కోట్ల విలువైన నిత్యావసర సరుకులు అందించామని తెలిపారు. గత పాలకులు రోడ్లపై పేరుకుపోయేలా వదిలేసిన చెత్త కారణంగా భూగర్భజలాలు కలుషితమయ్యాయని, వారు వదిలేసిన 140 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను తొలగించామని చెప్పారు. అక్టోబర్ 2 నాటికి రాష్ట్రాన్ని చెత్త రహిత ప్రాంతాలుగా తీర్చిదిద్దేందుకు స్వచ్ఛ పథం, ఆపరేషన్ క్లీన్ స్వీప్ వంటి కార్యక్రమాలు చేపట్టామని వెల్లడించారు.

**పట్టి సీమను అడ్డుకునేందుకు ప్రయత్నించారు ..** '12 ఏళ్ల క్రితం కృష్ణా డెల్టాకు నీటి ప్రవాహాలు తగ్గిపోవడంతో దేశానికి అన్నపూర్ణగా పేరొందిన ఈ ప్రాంతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంది.




అందుకే 12 నెలల్లో పట్టిసీమ ప్రాజెక్టును పూర్తి చేసి గోదావరి జలాలను కృష్ణా డెల్టాకు తరలించాం. ఈసారి 48 శాతం వర్షపాతం లోటు ఉన్నప్పటికీ, ఎగువ నుంచి ప్రకాశం బ్యారేజీకి నీరు రాకున్నా పట్టిసీమ ద్వారా డెల్టాకు నీరు అందిస్తున్నాం. ఇప్పటివరకు 450 టీఎంసీల నీటిని తరలించి దాదాపు రూ.50 వేల కోట్ల సంపదను సృష్టించాము. ఈ ప్రాజెక్టును అడ్డుకునేందుకు చాలామంది ప్రయత్నించినా వెనక్కి తగ్గలేదు. పోలవరం పూర్తయిన తర్వాత గ్రావిటీ ద్వారా డెల్టాకు నీరు అందిస్తాం. వంశధార నుంచి పెన్నా వరకు నదుల అనుసంధానం చేసి రాష్ట్రంలో కరువు సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తాం' అని ముఖ్యమంత్రి తెలిపారు.

**అక్వా, వ్యవసాయ రంగాలకు పూర్తి మద్దతు..** నీరు లేకుంటే అక్వా పరిశ్రమ ఉండదని, ప్రస్తుతం రొయ్యల ధరలు, మేత ధరల పెరుగుదల వంటి సమస్యలపై ఇప్పటికే కేంద్రంతో చర్చించామని సీఎం అన్నారు. ఈ ప్రాంత అక్వా పరిశ్రమను ఎట్టి పరిస్థితుల్లోనూ కాపాడతామని, రూ.1.50 యూనిట్ చొప్పున విద్యుత్ అందిస్తున్నామని చెప్పారు. కాలుష్య నియంత్రణతోనే దిగుబడి, నాణ్యత పెరుగుతుందని, ట్రేసబిలిటీ, సర్టిఫికేషన్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని రైతులకు సూచించారు. ప్రపంచవ్యాప్తంగా ఆహార పదార్థాల నాణ్యత పరీక్షలు కఠినమవుతున్న నేపథ్యంలో ప్రకృతి సేద్యంపై దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు. పీఎం కిసాన్ కింద రైతుల ఖాతాల్లో ఏటా రూ.20 వేల వరకు జమ అవుతున్నాయని, పొగాకు రైతులను కూడా ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి తెలిపారు.

**ఈ నెల 22 నుంచి తల్లికి వందనం..** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తూ సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని సీఎం తెలిపారు. ఈ నెల 22 నుంచి 24 తేదీల మధ్య "తల్లికి వందనం" పథకం కింద తల్లుల ఖాతాల్లో నిధులు జమ చేస్తామని చెప్పారు. ప్రభుత్వం వద్ద డబ్బు లేకపోయినా పేదల పక్షాన నిలిచే మనసుంది అని ఆయన అన్నారు. అంగన్వాడీ సిబ్బంది, స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పనిచేసే వారికి కూడా ఆర్థిక సాయం అందిస్తామని చెప్పారు. తల్లికి వందనం కింద 67,47,197 మంది విద్యార్థులకు సంబంధించి రూ.10,122 కోట్లను తల్లుల ఖాతాల్లో జమ చేయనున్నట్లు వెల్లడించారు.

**తప్పు ఎవరు చేసినా వదిలిపెట్టం..** గత పాలనలో రాష్ట్రంలో విధ్వంసం జరిగిందని, ప్రజలు సంతోషంగా జీవించే పరిస్థితి లేదని సీఎం విమర్శించారు. 2024 ఎన్నికల్లో ప్రజలు రాజకీయ చెత్తను శుభ్రం చేశారని, బూతులు తిట్టిన వారి నోళ్లను ఓట్లతో కడిగేశారని వ్యాఖ్యానించారు. రాజకీయాల్లో క్రిమినల్ ధోరణులు కొనసాగుతున్నాయని, కుట్రలు, కుతంత్రాలు, సామాజిక మాధ్యమాల్లో అసభ్య పోస్టులతో ప్రజలను వేధిస్తున్నారని ఆరోపించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కుటుంబ సభ్యులపై చేసిన పోస్టులను ప్రశ్నిస్తే భావ ప్రకటనా స్వేచ్ఛ పేరుతో సమర్థించుకోవడం సరికాదన్నారు. ప్రజల జీవితాలకు ఆటంకం కలిగించే వారిని ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. శ్రీకాకుళంలో గొర్రెల కాపరిని బైక్‌తో ఢీకొట్టి చంపిన ఘటనలో బాధిత కుటుంబాన్ని ఆదుకోకుండా సాక్ష్యాలను తారుమారు చేసే ప్రయత్నాలు జరిగాయని విమర్శించారు. గుంటూరులో ఇద్దరి మధ్య జరిగిన తగాదాలో తెలుగుదేశం పార్టీ కార్యకర్త ఒక మహిళ పట్ల దుర్మార్గంగా ప్రవర్తించిన ఘటనపై వెంటనే పార్టీ నుంచి సస్పెండ్ చేసి, అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకున్నామని తెలిపారు. విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శించిన అధికారులను కూడా బదిలీ చేసినట్టు తెలిపారు. చట్టాన్ని ఎవరూ చేతుల్లోకి తీసుకునేందుకు వీల్లేదని, తప్పు చేసిన వ్యక్తి ఏ పార్టీకి చెందిన వారైనా ప్రభుత్వం ఒకే విధంగా వ్యవహరిస్తుందని, తప్పు చేసిన ఎవరినీ వదిలిపెట్టబోమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పి.నారాయణ, కొల్లు రవీంద్ర, వాసంశెట్టి సుభాష్, ఎంపీ బాలశౌరి, స్థానిక ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తదితర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

## గోల్ఫ్ టూరిజం అభివృద్ధిపై కపిల్ దేవ్‌తో మంత్రి కందుల దుర్గేష్ చర్చలు



**న్యూఢిల్లీ/అమరావతి,కలంకౌంటర్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గోల్ఫ్ టూరిజం అభివృద్ధి, తద్వారా పర్యాటక రంగాన్ని బలోపేతం చేసే అంశాలపై రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ నోయిడా (ఢిల్లీ)లో సుప్రసిద్ధ క్రికెట్ మరియు గోల్ఫ్ క్రీడాకారుడు, పీజీటీఐ (PGTI) అధ్యక్షుడు కపిల్ దేవ్ తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో గోల్ఫ్ టూరిజం విస్తరణకు ఉన్న అవకాశాలపై ఇరువురు సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యంగా విశాఖపట్నం, అమరావతి ప్రాంతాలలో గోల్ఫ్ పర్యాటకాన్ని అభివృద్ధి చేసేందుకు గల సాధ్యాసాధ్యాలను మంత్రి దుర్గేష్ .. కపిల్ దేవ్‌కు వివరించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన క్షేత్రస్థాయి పరిశీలన కోసం ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించాల్సిందిగా కపిల్ దేవ్‌ను మంత్రి దుర్గేష్ అధికారికంగా ఆహ్వానించారు.

## రైతుకు అవసరమైన అన్ని రుణాలు అందిస్తాం




**ఉయ్యూరు,కలంకౌంటర్ :** దేశ ఆర్థిక పురోగతి గ్రామీణ ప్రాంతంలోని రైతు ఆర్థిక స్వావలంబన పై ఆధారపడి ఉంటుందని రైతుకు అవసరమైన ప్రతి రుణాన్ని అందించేందుకు బ్యాంక్ ఆఫ్ ఇండియా సిద్ధంగా ఉందని ఆ బ్యాంక్ జనరల్ మేనేజర్ ఆశితోష్ మిత్రా అన్నారు. స్థానిక వెలగపూడి రామకృష్ణ రిక్రియేషన్ క్లబ్ ఆవరణలో బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏర్పాటు చేసిన రైతు దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. వర్తక వాణిజ్య వ్యాపార రంగాలకు ఇచ్చే రుణాలతో పాటు వ్యవసాయ రంగానికి తమ బ్యాంకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్రంలో ప్రతి ప్రాంతంలోనూ తమ బ్యాంకు శాఖ ద్వారా రైతులు కావలసిన రుణాలు అందుకోవచ్చని చెప్పారు. వ్యవసాయానికి అవసరమయ్యే యంత్రాలకు ఆధునిక పరికరాలకు రుణాల అందిస్తామని ప్రభుత్వాలు అందించే సబ్సిడీ రుణాలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. జోనల్ మేనేజర్ మీ బంగారు రాజు మాట్లాడుతూ ప్రతి బ్యాంక్ శాఖలో ఉన్న రుణమిత్ర సిబ్బంది ద్వారా రైతులకు అంది వివిధ రకాల రుణ సౌకర్యాలను తెలుసుకొని పొందాలని సూచించారు రైతులు ఇంటి వద్ద ఉండి రుణ సౌకర్యం పొందే విధంగా తమ బ్యాంకు ప్రత్యేక యాప్ను రూపొందించి ఖాతాదారులకు అందిస్తుందని చెప్పారు. మండల వ్యవసాయ విస్తరణ అధికారి నిస్సి గ్రేస్ మాట్లాడుతూ రైతు పేరుతో జరుగుతున్న మోసాలను గమనించాలని రానున్న రోజుల్లో ఇలాంటి మోసాలు జరగకుండా ప్రభుత్వం ప్రత్యేక యాపులను తయారు చేసే అందుబాటులోకి తెస్తోందని చెప్పారు. రైతులందరూ ఆధునిక టెక్నాలజీ పై అవగాహన కలిగించుకోవాలని సూచించారు ప్రపంచంలో జరుగుతున్న యుద్ధ పరిణామాల వల్ల యూరియా తదితర వాటికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రైతులు ప్రత్యామ్నాయ ఎరువుల పట్ల దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉయ్యూరు బ్రాంచ్ మేనేజర్ ఎన్ వి ఎస్ ఆంజనేయులు, ఎస్ కె వి కె ఇంచార్జ్ జయంతి, మరియు గుడివాడ, కంకిపాడు మచిలీపట్నం, పెడన, కంచడం బ్రాంచ్ మేనేజర్లు, స్థానిక బ్యాంకు సిబ్బంది, మాజేటి శీను తదితరులు పాల్గొన్నారు

## 23న ఎమ్మెస్సార్ లో మెగా ప్లేస్‌మెంట్ డ్రైవ్



**కావలి,కలంకౌంటర్ :** కావలి పట్టణం కో-ఆపరేటివ్ కాలనీలోని ఎమ్మెస్సార్ డిగ్రీ కళాశాలలో ఈ నెల 23న మెగా ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు కళాశాల కరస్పాండెంట్ గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి తెలిపారు. శనివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఉపాధి అవకాశాలను కల్పించాలనే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీఎస్ఎస్ డిసి ) సహకారంతో ఈనెల 23వ తేదీ (గురువారం) భారీ మెగా ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో 30కి పైగా ప్రముఖ జాతీయ, అంతర్జాతీయ కంపెనీలు పాల్గొంటున్నాయని, సాఫ్ట్‌వేర్,హార్డ్‌వేర్,మార్కెటింగ్ తదితర విభాగాల్లో 2,000కు పైగా ఉద్యోగ అవకాశాలఅందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. రాయల్ ఎన్‌ఫీల్డ్, విష్ణు కార్స్, ముత్తూట్ ఫైనాన్స్, శ్రీరామ్ ఫైనాన్స్, వోల్టాస్, బ్లూ స్టార్, కియా మోటార్స్, అపోలో ఫార్మసీ, బ్లింకిట్, బార్బిక్యూ నేషన్, డిక్సన్ టెక్నాలజీస్, హావెల్స్, డీ-మార్ట్, ఎయిర్‌టెల్, రైటర్ బిజినెస్ సర్వీసెస్, టాటా ప్లే, ర్యాండ్‌స్టాడ్, ఫస్ట్‌సోర్స్ తదితర ప్రముఖ సంస్థలు నియామకాలు చేపట్టనున్నాయని తెలిపారు. కావలి నియోజకవర్గంతో పాటు పరిసర ప్రాంతాల డిగ్రీ, ఇంజినీరింగ్, డిప్లొమా, ఐటీఐ, ఇతర అర్హతలు కలిగిన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. క్యాంపస్ డ్రైవ్ లో పాల్గొనదలిచిన అభ్యర్థులు ముందస్తుగా పేర్లు ఆన్ లైన్ లో నమోదు చేసుకోవాలని, అలాగే ఇంటర్వ్యూకు హాజరయ్యే సమయంలో రెజ్యూమ్, ఆధార్ కార్డు, ఇతర విద్యార్హతల సర్టిఫికెట్లతో పాటు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు తీసుకురావాలని సూచించారు. సందేహాల నివృత్తి కోసం 78936 79141, 79895 26149, 90006 60259, 92474 21363 ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చని ఆయన తెలిపారు.

## బ్రాహ్మణ కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ లో సభ్యులుగా చేరి పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

- కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** బ్రాహ్మణులకు నిరంతరం అండగా ఉండేది చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం మాత్రమేనని బ్రాహ్మణులు అందరూ గ్రహించాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, గొర్రె పాటి గోపీచంద్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ ద్వారా నిరుపేద బ్రాహ్మణులను ఆదుకునే విధంగా సూక్ష్మ రుణ పథకాల కింద 12 లక్షల 50 వేల రూపాయల చెక్కులను బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్, పి. వి. ఫణి కుమార్ కార్యాలయంలో శనివారం గొర్రె-పాటి గోపీచంద్ ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి కృష్ణా జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్, గొర్రె పాటి గోపీచంద్ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం లో బ్రాహ్మణ అభివృద్ధి, సంక్షేమాన్ని ఎంత మాత్రం పట్టించుకోలేదని, చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే చంద్రబాబు నాయుడు అప్పట్లో ఏర్పాటుచేసిన ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కోపరేటివ్ క్రెడిట్ సొసైటీని మరింత బలోపేతం చేసి నిరుపేద బ్రాహ్మణులకు అనేక రకాలుగా వారు ఆర్థికంగా ఎదిగి వ్యాపారాలు చేసుకునేందుకు వివిధ పథకాల ద్వారా రుణాలు మంజూరు చేయించడం జరుగు తోంది అన్నారు. బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్, పి. వి. ఫణి కుమార్ మాట్లాడుతూ బ్రాహ్మణ కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ లో మెంబర్షిప్ తీసుకున్న బ్రాహ్మణులకు అరుంధతి సూక్ష్మ రుణ పథకం, వశిష్ట సూక్ష్మ రుణ పథకం, అర్చక మిత్ర పథకం, పురోహిత మిత్ర పథకం, బ్రాహ్మిన్ ఎంప్లాయిస్ కు పర్సనల్ లోన్స్, ఆస్తి తనక రుణములు, బంగారు ఆభరణములపై రుణములు, ప్రాజెక్టు ఫైనాన్స్ రుణాలు, ఉన్నత విద్యా రుణాలు ఇలాంటి పథకాల ద్వారా నిరుపేద బ్రాహ్మణులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు బ్రాహ్మణ కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ ఎంతగానో నిరుపేద బ్రాహ్మణులకు ఉపయోగపడు తోంది అన్నారు. లింగాల నాగేంద్రం 5 లక్షలు, కృత్తివెంటి వరప్రసాద్ 3 లక్షలు, బం డా చంద్రశేఖర్ 3 లక్షలు, స్వర్ణ శ్రీనివాసమూర్తి గ్రూపుకు లక్ష 50 వేల రూపాయలు కలిపి మొత్తం సొమ్ము 12 లక్షల 50 వేల రూపాయలు వారు ఆర్థికంగా చిరు వ్యాపారాలు చేసుకుని వారి కుటుంబాలు బలపడేందుకు బ్రాహ్మణ కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ ద్వారా రుణాలు మంజూరు చేయించి లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ విజయవాడ బ్రాంచ్ మేనేజర్, గోర్తి శ్రీనివాస్, రామలింగేశ్వర స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్, నిమ్మగడ్డ శ్రీధర్, మచిలీపట్నం బ్రాహ్మణ సేవా సంఘం నాయకుడు, మోపర్తి సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## రామాయపట్నం పోర్టు వద్ద ఉద్రిక్తత





**కందుకూరు,కలంకౌంటర్ :** రామాయపట్నం పోర్ట్ ప్రైవేటీకరణ జరుగుతుందని వైయస్సార్సీపీ ఆధ్వర్యంలో శనివారం రామాయపట్నం పోర్టును ముట్టడించారు. మాజీ మంత్రి కాకాణి గోవర్ధన రెడ్డి, కావలి వైఎస్ఆర్సిపి ఇన్చార్జి రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, కందుకూరు వైయస్సార్సీపీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్, వైఎస్ఆర్సిపి కార్యకర్తల తో పోర్టు ముట్టడికి ప్రయత్నించారు. వీరి ముట్టడిని పోలీసులు అడ్డుకున్నారు. ఒకానొక దశలో వైయస్సార్సిపి నాయకులు, కార్యకర్తలు పోర్టులోనికి వెళ్లడానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకునే నేపథ్యంలో వారి ఇరువురు మధ్య తోపులాట తో కొంతసేపు ఉద్రిక్తత నెలకొంది. సేవ్ రామాయపట్నం అంటూ వైసీపీ శ్రేణులు నినాదాలు చేశారు . ఈ కార్యక్రమంలో వైయస్ఆర్సీపీ శ్రేణులు పాల్గొన్నారు.

## విక్రమ్-1 రాకెట్ విజయం సాధించడంపై సీఎం హర్షం

- స్కైరూట్ ఏరోస్పేస్, ఇస్రో, ఇన్-స్పేస్, ఎన్ఎస్ఐఎల్‌లకు ఎక్స్ వేదికగా ముఖ్యమంత్రి అభినందనలు

**అమరావతి,కలంకౌంటర్ :** విక్రమ్-1 తొలి ప్రయోగంలోనే విజయవంతంగా కక్ష్యలోకి చేరడంతో భారత్ మరో చారిత్రక మైలురాయిని అధిగమించింది. ప్రపంచంలోని అత్యుత్తమ దేశాలతో పోటీపడే స్థాయికి భారత ప్రైవేటు అంతరిక్ష రంగం ఎదిగిందని ఈ విజయం నిరూపించింది. ఇది భారత అంతరిక్ష రంగంలో ఒక నూతన యుగానికి నాంది. మన శాస్త్రీయ సంస్థల సామర్థ్యం, భారతీయ పారిశ్రామికవేత్తల సృజనాత్మకత కలిసినప్పుడు ఆవిష్కరణలకు కొత్త హద్దులు ఏర్పడతాయని ఈ ఘన విజయం చాటిచెప్పింది. స్కైరూట్ ఏరోస్పేస్, ఇస్రో, ఇన్-స్పేస్, ఎన్ఎస్ఐఎల్ సహా ఈ విజయాన్ని సాకారం చేసిన వేలాదిమంది శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులు, భాగస్వామ్యులందరికీ అభినందనలు. ఈ విజయం ప్రతి భారతీయుడు గర్వపడే క్షణం... భావితరాల యువ శాస్త్రవేత్తలు, ఆవిష్కర్తలకు గొప్ప స్ఫూర్తిగా నిలుస్తుంది. నక్షత్రాల వైపుగా భారత్ సాగిస్తున్న ప్రస్థానం మరిన్ని విజయాలతో... మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలి.

## ఏఐటియుసి రాష్ట్ర వర్కింగ్ కమిటీ నెంబర్ గా నియమితులైన లింగం ఫిలిప్



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏఐటీయూసీ ఏపీ రాష్ట్ర కౌన్సిలింగ్ సమావేశం విజయవాడలో నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర నలుమూలల నుండి ఏఐటీయూసీ నాయకులు భారీగా పాల్గొన్నారు. కృష్ణాజిల్లా ఏ ఐ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి లింగం ఫిలిప్. ని రాష్ట్ర వర్కింగ్ కమిటీ నెంబర్ గ నియమితులయ్యారు. ఈ సందర్భంగా లింగం ఫిలిప్ మాట్లాడుతూ. ఏఐటియుసి రాష్ట్ర సమితి పిలుపుమేరకు నిబంధనలతో నా మీద పెట్టిన పదవులకు నేను ఎల్లప్పుడూ ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులకు. కేంద్ర కార్మిక సంఘాలకు కార్మికులకు అందుబాటులో ఉండి ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

# మహాసేనాని అలంకారంలో దర్శనమిచ్చిన శ్రీ బగలాముఖి అమ్మవారు

ప్రసిద్ధిగాంచిన చందోలు





**చందోలు( బాపట్ల జిల్లా),కలంకౌంటర్ :** గ్రామంలో కల శ్రీ బగలాముఖి అమ్మవారి ఆలయంలో గత నాలుగు రోజులుగా జరుగుతున్న శ్రీ వారాహి అమ్మవారి నవరాత్ర మహోత్సవ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి .ఇందులో భాగంగా శ్రీ అమ్మవారికి మహాసేనాని శ్రీమద్వారాహి అలంకరణ జరిపి భక్తులకు కనువిందు చేశారు. గుంటూరు సత్తెనపల్లి పిడుగురాళ్ల గ్రామాల నుండి మహిళా భక్తులు బృందాలుగా విచ్చేసి అమ్మవారికి పసుపు కుంకుమ చీర సారెలు సమర్పణ చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి, కోర్టు పరిపాలన సిబ్బంది అమ్మవారిని దర్శించుకున్నారని వచ్చిన భక్తులకు భోజన ప్రసాదాలు ఏర్పాటు చేస్తున్నామని ట్రస్ట్ బోర్డు చైర్మన్ కలకోట చక్రధరరెడ్డి దేవస్థానం ఈవో జి నరసింహమూర్తి తెలిపారు.

# రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్ష కార్యదర్శులుగా కారుమూరి, చేబ్రోలు



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రిటైర్డ్ ఉద్యో గుల సంఘం కృష్ణాజిల్లా అధ్యక్షులుగా కారుమూరి రాజేంద్రప్ర సాద్, కార్యదర్శిగా చేబ్రోలు ఆశీర్వాదం ఎన్నికయ్యారు. శనివారం సంఘ భవనంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా ఎన్నికలు జరిగాయి. జిల్లా అసోసియేట్ అధ్యక్షులుగా సిహెచ్ గంగాజలరావు, కే ఆదినారాయణ రావు, ఉపాధ్యక్షులుగా వివి కృష్ణారావు, ఎస్ రాఘవరావు, కే ఫణిభూషణరావు, వై దుర్గారావు, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా ఎల్ వెంకటేశ్వరరావు, ఎం సత్యనారాయణ, కార్యదర్శులుగా సిహెచ్ ప్రమీల, బికే దుర్గారావు, ఎస్ వెంకటేశ్వరరావు, ఎం వెంకటేశ్వర్లు, కోశాధికారిగా ఏ శంకరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా వ్యవహరించిన రాష్ట్ర కార్యదర్శి జి జయరావు సహాయ ఎన్నికల అధికారి షహీనుద్దీన్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే పిఆర్సి కమిషన్ నియమించాలని, మధ్యంతర భృతి ప్రకటించాలని, డి ఆర్ బకాయిలు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ, మొవ్వ, పమిడిముక్కల, పామర్రు, పెడన బంటుమిల్లి యూనిట్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర సంస్థాగత సమావేశంలో పాల్గొన్న తోగంటి





**విజయవాడ,కలంకౌంటర్ :** విజయవాడలో శనివారం జరిగిన రాష్ట్ర బిజెపి సంస్థాగత సమావేశంలో కందుకూరు కు చెందిన పల్నాడు జిల్లా బిజెపి ఇన్చార్జి తోగంటి శ్రీనివాస్ చౌదరి పాల్గొన్నారు. అంతకుముందు రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పివిఎన్ మాధవ్, బిజెపి జాతీయ కార్యదర్శి రీతు రాజ్ సిన్హా, ఎమ్మెల్యే ఈశ్వరరావు, ఏపీ బీజేపీ ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు వీరితో కలిసి ఇంద్రకీలాద్రి శ్రీ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకునే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వీరికి తీర్థప్రసాదాలు వేద ఆశీర్వచనం, అమ్మవారి శేష వస్త్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తోగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రీ దుర్గమ్మ తల్లి ఆశీస్సులతో ఆంధ్ర రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని తోగంటి ఆకాంక్షించారు. శుక్రవారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ నరసరావుపేటకు విచ్చేసిన సందర్భంగా రాష్ట్రంలో పొగాకు పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు ఇబ్బందులకు గురి అవుతున్నారని, కేంద్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని పొగాకు కొనుగోలుదారులతో సమీక్షించి రైతులకు గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని పల్నాడు జిల్లా ఇన్చార్జి తోగంటి శ్రీనివాస చౌదరి నిర్మల సీతారామన్ కు వినతిపత్రం అందజేశారు.

# ఆర్టీసీని ప్రైవేటీకరణ చేస్తున్నారనే దుష్ప్రచారాన్ని నమ్మవద్దు

-- తెదేపా జాతీయ ఉపాధ్యక్షులు వై.వి.బి. రాజేంద్రప్రసాద్



**ఉయ్యూరు,కలంకౌంటర్ :** ఉయ్యూరులోని రాజేంద్రప్రసాద్ కార్యాలయంలో ఏపీ పిటిడి (ఆర్టీసీ) ఉద్యోగ సంఘాల జే.ఏ.సీ నాయకులు రాజేంద్రప్రసాద్ను శనివారం కలిసి మా ఉద్యోగుల పలు డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళమని మెమోరాండం అందించారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ప్రభుత్వ ఉద్యోగస్తుల కష్టసుఖాలు అన్ని తెలుసని, ఉద్యోగస్తులను గౌరవిస్తూనే వారితో ప్రజలకు సేవ చేయిస్తారని, వైసిపి పార్టీ నాయకులు చేస్తున్న దుష్ప్రచారాలు ప్రజలు నమ్మవద్దు అని, అలాగే ఈరోజు పిటిడి (ఆర్టీసీ) ఉద్యోగ సంఘాల జే.ఏ.సీ నాయకులు అడిగిన పలు డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని రాజేంద్రప్రసాద్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిపో కార్యదర్శి వాసు, ప్రెసిడెంట్ రవికుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణ, అసిస్టెంట్ సెక్రటరీ కిషోర్, నేషనల్ యూనిట్ సెక్రటరీ మురళీకృష్ణ, డిపో ప్రెసిడెంట్ శివప్రసాద్, వెంకటేశ్వర్లు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# యిన్నమూరి వారి బారసాలకు హాజరైన ఎమ్మెల్యే



**కందుకూరు,కలంకౌంటర్ :** పట్టణంలో పెద్దబజారు నందు శ్రీ సీతారామ ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో యిన్నమూరి వెంకట నరసింహారావు – లక్ష్మీతులసి దంపతుల కవల పిల్లల బారసాల, నామకరణ వేడుకలకు కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు హాజరయ్యారు. చిన్నారులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ కొత్తూరు వెంకట సుధాకర్, వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం ప్రెసిడెంట్ కోట నరసింహం, ఆర్యవైశ్య నేతలు మురారి శెట్టి వెంకట సుబ్బారావు, గుర్రం అల్లూరయ్య, కోట సురేంద్ర, కొత్తూరి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# నృసింహుడి సేవలో ఎమ్మెల్యే ఇంటూరి

--స్వామి వారి ఆదాయం రూ 9,68,460/-లు



**కందుకూరు,కలంకౌంటర్ :** కందుకూరు నియోజకవర్గంలో ప్రముఖ పుణ్యక్షేత్రం మాలకొండపై వెలసిన శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామిని శనివారం కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శనం చేయించారు.ఈ సందర్భంగా మాలకొండపై అందుతున్న సౌకర్యాల గురించి ఎమ్మెల్యే భక్తులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా భక్తులందరికీ అన్నదానం సుచిగా, శుభ్రంగా అందేలా జాగ్రత్తలు తీసుకోవాలని ఈవో శ్రీనివాసరెడ్డికి సూచించారు. కాగా స్వామి వారి ఆదాయం రూ 9,68,460/-లు వచ్చాయని ఆలయ ఈవో శ్రీనివాసుల రెడ్డి తెలిపారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ఈవో ఏర్పాట్లను పర్యవేక్షించారు. వలేటివారిపాలెం ఎస్ ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో భక్తులు ఇబ్బంది పడకుండా బందోబస్తు నిర్వహించారు. ఎమ్మెల్యే వెంట మండల టిడిపి అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, లింగసముద్రం మండల టిడిపి అధ్యక్షులు పూరిమిట్ల గురునాథం, పార్టీ నేతలు కాకుమాని హర్ష, పెగడ మోహన్, కామినేని అశోక్, పరిటాల శివ తదితరులు ఉన్నారు.

# చెత్త రహిత గ్రామాలే లక్ష్యం - కలెక్టర్ రాజాబాబు

**అధికారులతో కలిసి శామీరపాలెం గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే నాగేశ్వరరావు**




**కందుకూరు,కలంకౌంటర్ :** వలేటివారిపాలెం మండలం శామీరపాలెం గ్రామంలో శుక్రవారం రాత్రి పల్లెనిద్ర అనంతరం శనివారం ఉదయం ఉదయం కలెక్టర్ రాజాబాబు , ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు , సబ్ కలెక్టర్ హిమవంశీ , స్థానిక నేతలు గ్రామంలో పర్యటించారు. ప్రజలు కూడా తాము ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా చూపించారు.జిరామ్ జి పథకం ద్వారా జరుగుతున్న పనులను పరిశీలించి కూలీలతో మాట్లాడారు. సచివాలయానికి వెళ్లే రోడ్డులో వాగుపై బ్రిడ్జి నిర్మించాలని గ్రామస్తులు అడిగారు.మంచినీటి బావిని పరిశీలించి నీటి పరీక్షలు చేయించారు. అలాగే మంచినీటి కుంటను అభివృద్ధి చేస్తామని కలెక్టర్ తెలిపారు.గ్రామం నుంచి విప్పగుంట వెళ్లే రోడ్డు, తూములేరు వాగు వెంబడి రోడ్డు, గతంలో కొట్టుకుపోయిన చెక్ డ్యామ్ బండ్ నిర్మిస్తామని చెప్పారు. సుమారు 400 ఎకరాలు చుక్కల భూములుగా రికార్డుల్లో నమోదై, ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు చెప్పడంతో.... నెల రోజుల్లో పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు. అనంతరం ఎస్సీ కాలనీలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్ రాజాబాబు మాట్లాడుతూ తడి చెత్త, పొడిచెత్తను వేరుచేసి పారిశుద్ధ్య సిబ్బందికి ఇవ్వాలని సూచించారు. గ్రామంలో చాలాచోట్ల ప్లాస్టిక్ వ్యర్థాలను గుర్తించిన ఆయన... గ్రామాలను స్వచ్ఛంగా తయారు చేయటానికి ప్రజలు సహకరించాలని కోరారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ కేవలం ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంటే సరిపోదు. వీధులలో చెత్త వేయకుండా చూసుకోవాలి. చిన్నపిల్లలకు కూడా క్యాన్సర్ వస్తుందంటే, దానికి ప్లాస్టిక్ వస్తువుల వాడకమే ప్రధాన కారణం. గ్రామాలను అభివృద్ధి చేసే బాధ్యత తాను తీసుకుంటాను. అదే సమయంలో ప్రజలు కూడా చైతన్యం పొంది స్వచ్ఛ గ్రామాల కోసం సహకరించాలి... అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, అధికారులు పాల్గొన్నారు

# సేవ




**కావలి,కలంకౌంటర్ :** వేమూరి ప్రమీల ప్రథమ వర్ధంతి సందర్భంగా ప్రమీల భర్త అయిన వేమూరి పెద్దులు ఒంగోలు బస్టాండ్ వద్ద పాదాచారులకు చల్లని మజ్జిగ, సాంబారు అన్నం పంపిణి చేసారు. ఈ కార్యక్రమం వాసవి క్లబ్ జోన్ చైర్మన్ దుగ్గిశెట్టి హేమలత ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.వాసవి క్లబ్ సేవన్ లైన్స్ కమిటి నిర్వహికులు పాల్గొన్నారు,.

# అమ్మవారిని దర్శించుకున్న అడిషనల్ ఎస్పీ





**మచిలీపట్నం,కలంకౌంటర్ :** శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో వాసవి అమ్మవారిని, వారాహి అమ్మవారిని దర్శించుకున్న విజిలెన్స్ అడిషనల్ ఎస్పీ గోపు రాజీవ్ కుమార్.ఆలయ అధ్యక్షుడు మామిడి మురళీ కృష్ణ స్వాగతం పలికి చిరు సత్కారం చేశారు.



తిరుమల శ్రీవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న తెలంగాణ మాజీ మంత్రి హరీష్ రావు

-తిరుమల,కలంకౌంటర్ :

# అమ్మ వారికి సారే



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** ఆషాడ మాసం సందర్భంగా శ్రీ మహిషాసుర మర్ధిని సమేత కాశీ విశ్వేశ్వర స్వామి వారి దేవాలయం గాంధీ బొమ్మ శివాలయంలో శనివారం అమ్మవారికి అత్యంత ప్రీతికరమైన శాఖంబరి అలంకారం చేశారు .సుహాసినిలు అందరిచే అమ్మవారికి ఆషాడసారే సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ తమ్మన రాధాకృష్ణ ,సెక్రటరీ ఎండురి సురేష్, ట్రెజరర్ చేబ్రోలు గాయత్రి ,ఆలయ కమిటీ సభ్యులు నంబూరి శ్రీనివాస్, నంబుల నాగప్రసాద్ కొల్లిపర బాలాజీ దుర్గాప్రసాద్ తమ్మనరాయణ తదితరులు పాల్గొన్నారు.




ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ముడియం రమణ ఎన్నిక

-అమరావతి,కలంకౌంటర్ :

# వారాహి నవరాత్రోత్సవాలు

## • శ్రీ సుదర్శన హోమం • శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం





**మచిలీపట్నం,కలంకౌంటర్ :** స్థానిక అజాద్ రోడ్ లోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో నిర్వహిస్తున్న శ్రీ వారాహి నవరాత్ర మహోత్సవా లలో భాగంగా నాల్గవ రోజు శనివారం ఉదయం శ్రీ సుదర్శన హోమం నిర్వహించారు. వారాహి అమ్మవారికి సాముహిక కుంకుమార్చన నీరాజన మంత్రపుష్పాలు తీర్థ ప్రసాద వినియోగం జరిగాయి సాయంత్రం శ్రీ భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణం జరిగింది. రాత్రి నీరాజన మంత్రపుష్పాలు, తీర్థప్రసాద వినియోగం జరిగాయి. పొక్కునూరి హరనాథ శర్మ అవధాని బ్రహ్మత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమాలలో అర్చకులు, భక్తులు పాల్గొన్నారు. ఆలయ పాలకవర్గ సభ్యులు మామిడి మురళీకృష్ణ, మోటమర్రి వెంకట బాబా ప్రసాద్,సామా వెంకటలక్ష్మీ కాంతారావు, బైసాని హయగ్రీవ రావు, ఉడత్తు శ్రీనివాసరావు పర్యవేక్షించారు.









Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com